
మా సూపరింటెండింగ్ ఇంజనీర్ వెంకోబరావుగారు మహా మేధావిగా మా సర్కిల్‌లోనే కాక ఇతర సర్కిల్సులోనూ, ఆ మాటకొస్తే రాష్ట్రం అంతటానూ బహు ప్రఖ్యాతి సంపాదించేరు. రోడ్లు, భవనాలు, వంతెనలు, బస్ ప్లాట్‌ఫారాలు, రైల్వే లెవెల్ క్రాసింగులు, సబ్‌వేలు, ఆడిటోరియమ్‌లు ఇలా సివిల్ ఇంజనీరింగ్‌లో ఏ బాణీ అయినా సరే ఆయన సామర్థ్యం ఇంటా బయటా మారుమోగిపోయింది.

ఇంజనీరింగ్‌లో అప్పుడెప్పుడో టెక్నాలజీ అభివృద్ధిలోకి రాని రోజుల్లో సంపాదించిన ఒక్క డిగ్రీ మాత్రమే వుంది ఆయనకి. కాని, 'ఆర్కిటెక్చర్‌లో మెటీరియల్స్ అంచనా వినియోగాల్లో ఆయన ఈ ఇరవై ఏళ్లలో ఎంతో పరిజ్ఞానం సంపాదించి 'భళీ' అనిపించుకున్న కొద్దిమంది భారతీయ నిపుణుల్లో 'ఒకరయ్యారు.



# పర్మిషన్ ఇచ్చేరు

ఇంజనీరింగ్‌కి పరిమితమైన పత్రికల్లోనే కాక సాధారణ పాఠకత్వం కలిగిన వార్తాపత్రికల్లో కూడా ఇంజనీరింగ్ మెలకువలపైన వ్యాసాలు లెక్కకు మిక్కిలిగా ఇంగ్లీషులో వ్రాసి వేలకొద్దీ రూపాయల పారితోషికం, ఆచంద్రార్కమైన కీర్తి కూడా సంపాదించుకున్నారు మా ఎస్.ఇ. వెంకోబరావుగారు. అంతెందుకు? ఆయన అసిస్టెంట్ ఇంజనీర్‌గా ఉద్యోగంలో చేరి సూపరింటెండింగ్ ఇంజనీర్‌గా పరిణామం చెందేవరకు గడిచిన ఈ ఇరవై ఏళ్ల సర్వీసులో ఎన్నడూ ఆయన ఒక ఆనకట్ట నిర్మాణంలో గాని కాలవల నిర్వాహకంలోగాని పనిచెయ్యకపోయినా, నీటిపారుదల సంక్లిష్టతలను గురించి ఆయన వ్రాసిన ఒక సుదీర్ఘ వ్యాసం ఆ విభాగంలో నిపుణులకి కూడా ఒకానొక పాఠ్యగ్రంథం లాగా అనుసరణీయం అయిపోయి వుందంటే దాన్ని బట్టే ఆయన గొప్పతనం తెలుస్తుంది కదా.

సిద్ధాంత విజ్ఞానపరంగానే కాక, వెంకోబరావుగారికి అవలంబనాపరంగా కూడా గొప్ప ప్రావీణ్యం వుంది. ఆదేలాగంటేను వంతెన మీద అలా అలా నడుస్తూనో, భవనం వంక అలవోకగా చూస్తూనో కూడా, "ఒళ్ళంతా వుండగా ఈగ వెళ్లి సరిగ్గా కురుపుమీదనే వాలినట్టు" బోలు, ఓదు, లోసుగు వున్న స్పాట్ ఠకీమని పట్టెయ్యగల "కాలజ్ఞానం" ఆయనకి పూర్వకాలపు వాస్తు శాస్త్రజ్ఞులకు బావి ఎక్కడ తవ్వితే ఖచ్చితంగా నీళ్ళు పడతాయో తెలిసిపోయిన విధంగా అలవడింది. అందుకని కంట్రాక్టర్లకి ఆయనంటే సింహస్వప్నం.

ఊళ్లో చెప్పుకోదగ్గ అధికారుల్లో వెంకోబరావుగారు కూడా ఒకరు అయినందువల్ల వెంకోబరావుగార్ని గురించి, లయన్స్ క్లబ్ వాళ్ళ నుంచి పబ్లిక్ రంగ సంస్థల వరకు ఏదైనా ఫంక్షన్ తలపెట్టినప్పుడు ఈయన్ని ముఖ్య అతిథిగా ఆహ్వానిస్తే బావుంటుందన్న పద్ధతిలో ఆలోచించడంవల్ల, ఆయన అక్కడ చెయ్యవలసిన ప్రసంగాలు మరీ ఇంజనీరింగ్‌కి సంబంధించినవిగా వుంటే బాగుండదని వేరే సబ్జక్టులమీద చేసే అలవాటు ఏర్పరచుకొన్నారాయన. అయినంటప్పుడు ఆ ప్రసంగం మరీ అజ్ఞానాత్మకంగా తయారైపోతుందేమోనన్న భయం చేత నా సహాయం తీసుకోడం మొదలెట్టారు వెంకోబరావుగారు.

## భమిడిపాటి రామగోపాలం

ఒకసారి ఒక సంగీత సభా నిర్వాహకులు వారం రోజుల పాటు సంగీతోత్సవాలు నిర్వహించడానికి తలపెట్టి ''సామాన్య జన జీవితంపై శాస్త్రీయ సంగీత ప్రభావం'' అనే విషయం మీద ఆయన్ని మాట్లాడమని కోరుతూ ఒకరోజు కచేరీకి ముఖ్యఅతిథిగా ఆయన్ని పిలిచారు. రేపు కార్యక్రమం అనగా నేడు ఆయన నాకు కబురుపెట్టి ''శాస్త్రీయ సంగీతం గురించి నాకు చిన్న 'బ్రీఫింగు' ఇవ్వవోయి!'' అని రెండు అరఠావుల కాగితాలూ, ఒక బాల్‌పాయింటు పెన్ను నా వేపు తోశారు. నేను చిన్నతనంలో కొంచెం సంగీత విద్యాభ్యాసం అఘోరించడంవల్ల (ఆయన ఆ విషయం కర్ణాకర్ణిగా వినడం వల్ల) నాకా ఆపద (అవకాశం) వచ్చిందని, ఇక తప్పదని రెండు కాగితాలూ నింపి ఇచ్చాను. ''నువ్వు కూడా రేపు అక్కడికి రా. కాసేపు కచేరీలో కూర్చుందువుగాని. ఎలాగు నీకు సంగీతం అంటే ఇష్టమే కదా'' అన్నారు ఆయన.

''కాళిదాసు కవిత్వానికి నా పైత్యం జతచేసి చెప్పాను'' అన్నాట్ట వెనకటికెవరో. అలాగ్గా వెంకోబరావు గారు ''సంగీత మనగా నేమి'' అని మొదలెట్టేసి అలా అలా శాస్త్రీయ సంగీతానికీ, ఆల్‌జిబ్రాకీ, ఇంజనీరింగ్‌కి వున్న సారూప్యతలు వివరించి ఆడియన్సుని ఓ ఇరవై నిమిషాలపాటు అల్లకల్లోలపరచి అవతల పారేశారు. నా పక్కని కూచున్న ఆయన వెంకోబరావుగారి ఉపన్యాసం అవగానే చప్పట్లు కొడుతూ ''ఎవడు రాసిపెట్టేడోగాని గొప్పగా మాట్లాడేడండీ'' అన్నాడు.అది నాకు ప్రశంసో అభిశంసనో కూడా అర్థం కాలేదు. - మింగిన దాసరిలా ఊరుకున్నాను మరి.

ఆ తర్వాత ఇంకొకసారి ఒక ప్రఖ్యాత నర్తకి మావూరు వచ్చిన సందర్భంగా భారతీ నాట్యశాస్త్రం వైశిష్ట్యాన్ని గురించి వెంకోబరావుగారు మాట్లాడవలసి వచ్చినప్పుడు కూడా నేనే సాయం పట్టేసేననుకోండి. అది వేరే విషయం.

''ప్రభుత్వ సహకారంతో నిర్వహించవలసిన సాంస్కృతిక కార్యక్రమాల నిర్ణాయక సంఘంలో నిన్ను కూడా ఒక సభ్యుడిగా ఎన్నుకున్నాం'' అంటూ మా జిల్లా కలెక్టర్‌గారి సంతకంతో నాకొక కాగితం వచ్చింది. ఎలా కనుక్కున్నారోగాని, ఆ కాగితం మా ఇంటి అడ్రస్‌కి పంపారు. ''ఈ సభ్యత్వం రెండేళ్లపాటు వుంటుంది. ప్రతి నెలా ఒక సమావేశం పెడతాం. దానికి మీరు హాజరై మీ సలహాలు ఇవ్వాలి. సమావేశానికి మీరు వస్తే అలా వచ్చినందుకు అయ్యే రవాణా ఖర్చుల క్రింద అయితేనేం, మీ అమూల్యమైన మేధాసంపత్తి ఆధారంగా సంఘానికి ఇచ్చే సలహాలకి పారితోషికంగా అయితేనేం మీకు మీటింగు ఒక్కంటికి ముప్పయ్యెనిమిది రూపాయిలు చొప్పున చెల్లిస్తాం'' అని ఆ ఉత్తరంలో వుంది. ''ఇంకేం ఒప్పేసుకోండి. నెలకి 38 రూపాయిలు ఎక్కువ వస్తాయన్నమాట మనకి ఈ నెల నుంచి రెండేళ్లపాటు'' అంది మా ఆవిడ. సరేకదా అని అంగీకారపత్రం రాసిఇచ్చేశాను.

మొదటి మీటింగు ఆదివారంనాడు పడింది. కనక ఆఫీసు పనికి మోసం లేకుండా వెళ్లగలిగాను. రెండో నెలలో మా బాస్ వెంకోబరావుగారు ఊళ్లో లేని రోజున పెట్టారు మీటింగు. ఆఫీస్ సూపరింటెండెంటుని నోటిమాటగా పర్మిషన్ అడిగి వెళ్లొచ్చాను. మూడో మీటింగు ఫలానా తేదీని మధ్యాహ్నం 3 గంటలకి అని తెలిపింది. ఆ రోజు మా ఎస్.ఇ. గారు ఆఫీసులో వున్నారు కదా అని ఆయన రూం (''ఛేంబర్స్'' అంటే అందరికీ బోధపడదని రూం అన్నాను. ఇందులో ఎస్.ఇ.గారి ఏసీ రూంని కించపరచే ఉద్దేశం లేదు) అదే, రూంకి వెళ్ళి ''సార్, కలెక్టరాఫీసులో ఒక మీటింగ్‌కి వెళ్ళాలిసార్. తమ పర్మిషన్ అడగడానికి వచ్చాను సార్'' అని జాగ్రత్తగా వాక్యం మొదటా చివరా కూడా ''సార్లు'' ఉపయోగించి అడిగాను. ''ఏం మీటిం గది? ఆఫీసులో ''ఎస్.ఇ.'' ''ఇ.ఇ.'లు, ''డి.ఇ''లు ఎందరో ''ఏ.ఇ''లు వుండగా నువ్వెళ్లడమేమిటి?'' అన్నారాయన. ''ఆ ఇదేదో కల్చరల్ కమిటీ మీటింగ్ సార్, పెద్ద ఇంపార్టెన్స్ లేదు సార్'' అని కాగితం తీసి చూపించాను. ''సరే. కాగితం రాసియ్యి. ఆర్డర్స్ ఇస్తాను'' అన్నారు మా సూపరింటెండింగ్ ఇంజనీర్ వెంకోబరావుగారు.

ఆయన పనికాదుగాబట్టి కాగితం ఆయన దగ్గిర తీసుకోడం బాగుండదని ఇవతలికొచ్చి సీట్లో కూర్చుని కాగితం తీసి పర్మిషన్ కోసం అప్లికేషన్ రాసి మళ్ళా ఎస్.ఇ.గారి రూంలోకి (ఛాంబర్స్‌లోకి) వెళ్లేసరికి అక్కడ ఇంకెవరో ఒకాయన కూర్చుని ఆయనతో మాట్లాడుతున్నారు. నేను కాగితం చేత్తో పట్టుకుని నుంచున్నాను. ఆ కొత్తాయన హఠాత్తుగా నా వేపు తిరిగి ''నేను రామశర్మను. నేను ఆల్వా ఫెర్టిలైజర్స్‌లో చీఫ్


With Best Compliments from

**A House Of Spares**

*Genuine Spares Suppliers for all Makes of Typewriters & Duplicators for*

HALDA

REMINGTON

Godrej

FACIT

Gestetner

HIVCO

Shourie

ARUNIL

Rotex

AND ALL PORTABLE MAKES

Contact:

Phone: 62995

**SREE LAKSHMI TYPEWRITERS & SPARES**

No. 3, HOTEL ANUPAMA COMPLEX,

GOVERNORPET, *VIJAYAWADA* - 520 002.

SHAH

# నుదుటిపైన స్వేద సముద్రం

అలసటతో నేలపైన వాలినప్పుడల్లా
అలల్లా ఎగసి పడుతుంది స్వేద సముద్రం
ఫెటేల్మంటుంది భృకుటి వెనుక అగ్నిపర్వతం

కార్ఖానాల శీతల తరువ్వాయల్లోనూ
బియ్యమిల్లుల హంసతూలికా తల్పాలలోనూ
మనిషి సకజాతమైన పంట పొలాల మట్టి వాసనలోనూ
ఎండ ధారాళంగా కురుస్తూ వుంటుంది

నుదుటి మీద వెయ్యుంచుకుని సారించిన దృక్కుల మీదా
వంగిపోయిన నడుం మీదా
బిరుసెక్కిన కండరాల మీదా
మూడు చక్రాల నీడలో నిద్రిస్తోన్న లేత పెదవుల మీదా
ప్రపంచంతో పందెం వేసే మునిమాపుల మీదా
శ్రమ సౌందర్యం తారట్లాడుతూ వుంటుంది

పండించుకున్న అనుభవాల వెన్నెల మెట్ల మీద



విజయ కేతనం రెపరెపలాడుతుండగా
ఒక సుందర స్వప్నం పురులు విప్పుకుంటుంది
ఒక అక్షరం అభినందన గీతం పాడుతుంది
చుట్టపు చూపుగా వచ్చిపోయే గాలితరగ సైతం అభయమిస్తుంది

వేయి చేతుల కార్తవీర్యార్జునుడో
లక్ష్యం తప్పని అపర ధనుంజయుడో
అతడెవరైనా కానీ
అస్వప్నాలని స్వప్నాలుగా మలిచే మాంత్రికుడే సుమా

సమస్త ప్రపంచం తన ముందు మోకరిల్లినా
చలించని అతను
నిశ్చలంగా పనిచేసుకుంటూ వుంటాడు.
కొనగోటి మీద స్వేద సముద్రాల్ని ఆవిష్కరిస్తూ
తనకై తాను ఒక ఒంటరి సామ్రాజ్యాన్ని సృష్టించుకుని
తనకై తాను ఒక ప్రశాంత విశ్రాంత కవితాగీతాన్ని పాడుకుని

—వంశీకృష్ణ

మేనేజర్‌గా పని చేయుచున్నాను'' అని తనను తాను ఇంగ్లీషులో పరిచయం చేసుకుని తన కుడి చేతిని షేక్‌హాండు నిమిత్తం నా వేపు జాపాడు. అంత పెద్ద హోదాగల వ్యక్తి నాకు షేక్‌హాండు ఇస్తున్నాడు కదా అని చాలా సంతోషపడి ''నా పేరు నారాయణ మూర్తిండి. ఈ ఆఫీసులో డ్రాఫ్ట్స్‌మన్‌గా పని చేస్తు న్నాను. తమరి పరిచయం కలగడం ఎంతో ఆనందంగా భావిస్తున్నాను'' అని చెప్పి షేక్‌హాండు అయిపోగానే నమస్కారం కూడా చేశాను. ''ఐసీ'' అని ఆయన మళ్లా మా సూపరింటెండింగ్ ఇంజనీర్ వెంకోబరావుగారి వేపు తిరిగిపోయాడు.

''ఏదీ కాగితం ఇలాగియ్యి'' అన్నారు మా ఎస్.ఇ. గారు.

ఇచ్చాను.

ఆయన అందులో వున్న మూడవ వాక్యాల్ని రెండు సెకండ్లలో చదివేసి పెన్ తీసి దాని మీద రెండు నిమిషాలపాటు ఏదో వ్రాశారు. పర్మిషన్ ఇచ్చేశారే అనుకుని ''సార్, నేను వెళ్లనా సార్?'' అన్నాను.

''నో, నో! దీని మీద ఆఫీసు సూపరింటెండెంటుని రిమార్క్సు రాయమను'' అని నా పర్మిషన్ అప్లికేషన్ నాకిచ్చేశారు. నేను ఆయన రాసినది చదువుకున్నాను.

1. ఇతడు సదరు కమిటీలో సభ్యుడుగా వుండడానికి తన అధికారుల అనుమతి తీసుకున్నాడా? అయినచో ఎప్పుడు? ఆ అనుమతిపత్రం నా దృష్టికి తేవలెను.

2. ఇతడు సదరు మీటింగునకు ఆఫీసు పనిచేసే సమయంలో వెళ్లినందుకు, సదరు మీటింగులో సలహాలు ఇచ్చుటకు ధన రూపేణా ఏమైనా పారితోషికం తీసు కొంటున్నాడా? అయినచో అట్టి పారితోషిక స్వీకారం మన నిబంధనల ప్రకారం అనుమతించవలెనునా? ఒకవేళ అట్లు అనుమతించవలెనినచో ఆ పారితోషికపు సొమ్ములో కొంత శాతం ప్రభుత్వానికి జమకట్టవలసిన అవసరం వుందని నా భావన. ఈ విషయంలో నిర్ణీతమైన నిబంధనావళిని నా పరిశీలన నిమిత్తం ''పుటప్పు'' చేయవలెను.

3. ఇతడు సదరు మీటింగులో వ్యక్తపరచే అభి ప్రాయాలు గాని చేసే ప్రసంగాలు గాని మన ప్రవర్తనా నియమావళిని అనుసరించే వున్నాయని అందుకు భిన్నంగా లేవని మనం రూఢి చేసుకోవలసిన అవసరం వున్నదని నాకు అనిపిస్తున్నది. కనుక ఆయా అభి ప్రాయాల, ప్రసంగాల పాఠం ఇతడు వాటిని బహిర్గతం చేసే ముందు మనకు వ్రాతమూలకంగా సమర్పించవలసిన అవసరం లేదా?

''సార్, మీటింగు మూడు గంటలకి ప్రారంభిస్తారు



సార్. టైం అప్పుడే రెండు గంటలు దాటింది సార్. సార్, ఇవన్నీ సూపరింటుగారు ఆన్సర్ చేసేదాకా టైం వుండదేమోసార్'' అన్నాను.

మా ఎస్.ఇ. వెంకోబరావుగారు ఒక చేత్తో కాలింగ్ బెల్ మోగించి, రెండో చేత్తో నా చేతిలో వున్న కాగితం లాగేసుకుని అప్పుడే తలుపు సందులోంచి ''శిరసోదయం''తో ఛేంబర్స్‌లోకి జన్మిస్తున్న ప్యూన్ని కేకేసి, అతనికి ఆ కాగితాన్ని అందించి, ''దీని మీద సూపరింటు గార్ని వెంటనే నోట్ రాసి పంపమను అర్జంట్'' అన్నారు.

''నువ్విక్కడే కూర్చో. అక్కడికెళ్లి ఏదో గూడు పుఠాణీ చేసి రాయించేదం కాదు'' అని నాకు కూడా ఆజ్ఞ జారీ చేశారు మా ఎస్.ఇ.గారు. ఎదురుగా కూర్చో డానికి నాకు గుండె బలం చాల్లేదు. పైగా నేను కూర్చుంటే అదేదో పెద్ద కంపెనీలో చీఫ్ మేనేజర్ పక్కని ఆయనతో సమాన ఫాయిలో కూర్చునే పరిస్థితి సంభవిస్తుంది. దానికి కూడా నాకు ''గట్స్'' లేవు. అందుచేత అప్పుడెప్పుడో ఒక మధ్య యుగపు కవి మలయాళ వనిత సౌందర్యాన్ని వర్ణిస్తూ ఆవిడ పైట వేసుకోకపోవడాన్ని ఆలంకారికంగా చెప్పిన పద్య పాదం (''ఉద్ధతుల మధ్య నిరుపేదకుండ తరమె!'')ననుస రించి నిలబడే వుండిపోయాను.

అలా పది నిమిషాలు నిలబడ్డాక మా ఎస్.ఇ.గారి రూమ్ (ఛాంబర్స్)లో గోడ గడియారం టైం రెండు న్నర అయిందని సూచిస్తూ అరగంటకిగాను ఒక గంట కొట్టింది. అప్రయత్నంగా నా గడియారం చూసు కున్నాను. రెండు-ముప్ఫయ్యయిదు. ''ఈ సూపరింటు గారింకా రాడేం?'' అనే విసుగు కళ్లలోకి తెచ్చుకుంటూ మూసున్న ఏసీ రూం తలుపు వేపు చూశాను. ఎస్.ఇ. గారు తాను కూడా బాప్యం సహించలేనట్టుగా కాలింగ్

బెల్ మోగించారు. ఇందాకట్లాగే తలుపు కొద్దిగా తెరుచుకోడం, అందులోంచి ప్యూన్ శిరసోదయం-

"ఇంకా అవలేదూ? రమ్మను, సూపరింటెండెని తొందరగా!" అన్నారు ఎస్.ఇ.గారు.

"అలాగే సార్" తల మాయమయింది. తలుపు చప్పుడు కాకుండా మూసుకుంది.

"సార్ ఆ క్యారీస్‌కి ఆన్సర్లు తరవాత రాసుకో వచ్చు గదండి సార్. ముందు నాకు పర్మిషన్ ఇప్పిస్తే సార్ కలెక్టరాఫీస్ దాకా వెళ్లాలిసార్" అన్నాను.

'మా ఎస్.ఇ. వెంకోబరావుగారు నిదానంగా "అలా తొందరపడితే ఎలాగోయ్! అసలు నీకు ఈ మీటింగ్ ఈ రోజని వారం కిందటే తెలుసుకదా. అప్పుడే ఒక కాగితం రాసి నా మొహాన కొట్టొచ్చుకదా! అలా అయితే ఇంత టెన్షన్ వుండకపోను గదా! పోనీ రానీ ఆలోచిద్దాం" అన్నారు.

"ఎక్స్‌క్యూజ్ మీ" అంటూ సంభాషణలో రామ శర్మగారు వేలు పెట్టాడు.

అసలే మా "ఎస్.ఇ."గారు పర్మిషన్ ఇవ్వడానికి అంత సుముఖంగా లేరు. ఈ పెద్దమనిషి ఈ వ్యవ హారంలో వేలుపెడ్తున్నాడంటే ఆయన ఆడే మాటలు నిప్పులో నెయ్యిపోసినట్టల్లా పనిచేసి పరిస్థితి మరింత చెడిపోతుందేమో అని భయం పట్టుకుంది నాకు.

"దేనికి, ఇతను పర్మిషన్ అడుగుట?" అన్నాడు రామశర్మగారు మా ఎస్.ఇ.గారితో ఇంగ్లీషులో.

మా ఎస్.ఇ.గారు "అదంతా వివరంగా చెప్పు" అన్నట్టు నాకు చెయ్యి ఆడించారు ఫైళ్లు చూస్తూ.

అంతా విన్నాక రామశర్మగారు గంభీరంగా "ఐసీ" అని తల నిలువుగా ఆడించారు. వ్యతిరేక ధోరణి ఏమీ లేదు కదా అని నేను పుంజుకున్నాను.

"సార్, ఇంతకీ ఇది డిపార్ట్‌మెంట్‌లో నా తాలూకు పరిజ్ఞానానికి సంబంధించింది కాదార్. మాటవరసకి మా ఎస్.ఇ.గారే వున్నారనుకోండి సార్. వారు తమ సుదీర్ఘమైన సర్వీసులో తమకి వృత్తిరీత్యా సంక్రమించిన



జ్ఞానాన్నీ, పరిజ్ఞానాన్నీ వాడుకుని ఎన్నో పత్రికలకి వ్యాసాలు రాసి ఎంతో ప్రతిఫలం, కీర్తి సంపాదించుకున్న మేధావి సార్. ఎన్నో సెమినార్లలో పేపర్సు చదివి "ఆనరేరియమ్స్" స్వీకరించిన ప్రజ్ఞాశాలి సార్. అంతెందుకు? వృత్తిరీత్యా వారికి ఏర్పడిన జ్ఞానం ఆధా రంగానే వారు ప్రభుత్వ ఖర్చులతో అమెరికా, యూరప్ మొదలైన దేశాల్లో పర్యటించగలిగారంటే అలాంటి గొప్ప వారి అండర్‌లో పనిచేసే మాలాంటి వాళ్ళకి అదే ఒక అదనపు యోగ్యత కదండీ సార్?"

రామశర్మగారు "రియల్లీ!" అని నాకు మళ్లీ షేక్ హేండిచ్చారు. మా ఎస్.ఇ.గారి వేపు తిరిగి అన్నారు "మిస్టర్ రావ్! ఇతను మీ ఆఫీసులో ఏదో చిన్న ఉద్యోగం చేస్తూ, కలెక్టర్‌గారి అధ్యక్షతన నడిచే జిల్లా సాంస్కృతిక కార్యక్రమ సలహాదారుల మండలిలో సభ్యత్వం సంపా దించారంటే అది మీరూ, మీ ఆఫీసూ గర్వంగా చెప్పుకోదగిన సంగతే తప్ప అతనేదో రెండు గంటల పాటు డ్యూటీ మానేసి వెళ్లిపోతున్నాడని తప్పు పట్టి, తుప్పు పట్టిన పాతబడిన బ్రిటిష్ ఇంపీరియలిస్టిక్ నిబం ధనల్ని అతనికి వర్తింపచెయ్యకూడదేమో అని నేనను కుంటున్నానోయ్. ఇలాంటి గౌరవం మా కంపెనీలో ఎవడికయినా జరిగితే మా కంపెనీ కల్చరల్ అసోసియే షన్ తరఫున అతనికి సన్మానం చేసి మేం అంతా అతనితో ఫోటో తీయించుకుని హౌస్ మేగజైన్‌లో అచ్చువేయించేసుకొనే సంగతి అంటాను."

మా ఎస్.ఇ.గారు చిరునవ్వు నవ్వారు. "ఆ మాత్రం నాకు తెలియక కాదోయ్. అయినా ఇది గవర్నమెంట్ ఆఫీస్ గదా. మాకు ఏవో రూల్సూ అవీ వుంటాయి కదా!" అన్నారు.

ఛాంబర్స్ తలుపు చిన్న చప్పుడుతో తెరుచుకుంది. వచ్చింది సూపరింటెండెంటుగారేమో అని ఆశగా చూశాను. కాదు, మా ఎస్.ఇ.గారి స్టెనో, ఓ చేత్తో టెలిఫోన్ దిమ్మ, ఓ చేత్తో రిసీవర్ పట్టుకుని ప్రవేశించాడు. ఎస్.ఇ.గారి కుర్చీ వెనకాతల వున్న సాకెట్‌లో ప్లగ్ పెట్టి మౌత్ పీస్ ఆయనకి అందించి "సార్, కలెక్టర్ గారు లైన్‌లో వున్నారు సార్" అని నేను మాట్లాడినట్టే వాక్యానికి ముందూ వెనకా రెండు "సార్"లు చేర్చి చెప్పాడు.

మా ఎస్.ఇ.గారు కుర్చీలో అటెన్షన్ పోజులోకి వచ్చేశారు. "ఎస్. సార్. పి.డబ్ల్యు.డి. ఎస్.ఇ. వెంకోబరావును మాట్లాడుతున్నాను సార్. ఎస్. సార్. ఇక్కడే వున్నాడు సార్. ఏదో గవర్నమెంట్‌కి ఆన్సర్ పంపవలసిన రిఫరెన్స్ వుంటే నాకు హెల్ప్ చేస్తున్నాడు సార్. ఎస్ సార్. అర్థమైంది సార్. ఇప్పుడే పంపిస్తున్నాను సార్. అయిదు నిమిషాల్లో మూర్తి తమరి దగ్గిర వాల్తాడు సార్. సారీ సార్. థాంక్యు సార్." అని ఫోను పెట్టేసి, "ఒరే సుబ్బా!" అన్నారు స్టెనోగ్రాఫర్‌తో. "ఇతన్ని జీపులో కలెక్టరాఫీసుకి అర్జంటుగా దిగబెట్టేసి రారా." అన్నారు.

